క్లుప్తంగా

వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి శుభాకాంక్షలు


కోదండరెడ్డిని సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ : రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఛాంబర్‌లో అర్బన్, మున్సిపల్ ప్రాంతాల్లో కార్మికుల వేతనాల సవరణపై ఆయన సంప్రదింపులు జరిపారు. ఆయన వెంట యూనియన్ నాయకులు శ్రీధర్, వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్రహం, మల్లేశం గౌడ్, ఎస్.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేత


గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేస్తున్న నల్లపాటి శ్రీనివాస్

మునగాల : మునగాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త నల్లపాటి శ్రీనివాస్ గురువారం నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునగాల గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, శెట్టి గిరి, అక్కినేపల్లి రవి, కాసర్ల సీతయ్య, కొమ్ము ఈదారావు, గుండు నాగేశ్వరరావు, కేవీఆర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత


చెక్కు అందజేస్తున్న జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల ఎస్సీ కాలనీకి చెందిన నందిపాటి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం మృతుని కుటుంబానికి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఆ ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో అనంతు చంద్రయ్య, చిలక పిచ్చయ్య, కుర్రి వెంకన్న, సామ్రాట్, నాగెల్లి సైదులు, పకీరా, వెంకటయ్య, కిరణ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


చెక్కులు పంపిణీ చేస్తున్న నరేందర్

హుజూర్‌నగర్ : ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని పీఏసీఎస్ కార్యాలయంలో లబ్ధిదారులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులు అందజేసి మాట్లాడారు. జడ పెద్దముత్తయ్యకు డైరీ ఫామ్‌కు రూ.5 లక్షలు, జడ వీరమ్మకు డైరీ ఫామ్‌కు రూ.5 లక్షలు, జడ చిన్నముత్తయ్యకు గొర్రెల ఫామ్‌కి రూ.8 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కె.మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు డి.మల్లీశ్వరి, జె.మల్లమ్మ, కె.శ్రీనివాస్, డి.బ్రహ్మం, జి.శ్రీను, ఎం.శ్యామ్‌సుందర్, కె.పద్మ, ఆర్.వెంకటేశ్వర్లు, సెక్రటరీ నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

మోతె : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని మోతె ఎస్‌ఐ యాదవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మోతె మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, సభ్యులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీల చైర్మన్లకు, సభ్యులకు సూచనలు చేశారు. గణనాథుల నిమజ్జనాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య మృతి

నడిగూడెం : బీఆర్‌ఎస్ పార్టీ నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య (46) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఆయన అకాల మృతి పట్ల ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పలువురు మృతదేహానికి నివాళులర్పించారు.

ఘనంగా గణనాథుల శోభాయాత్ర


మఠంపల్లి : మట్టపల్లి వద్ద వినాయకులను నిమజ్జనం చేస్తున్న భక్తులు


హుజూర్‌నగర్‌లో వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

హుజూర్‌నగర్ : పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గణేష్ నగర్ (3వ వార్డు)లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద లడ్డూ వేలం పాటలో రికార్డు స్థాయిలో ధర పలికింది. పాలెపు నాగరాజు, శిల్పాలు రూ 1.18 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. పలు చోట్ల గణనాథుల వద్ద అన్నదానం, పులిహోర పంపిణీ చేశారు. మేళతాళాలు, కోలాట నృత్యాల నడుమ గణనాథుల నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

మట్టపల్లి వద్ద నిమజ్జనాలు

మఠంపల్లి : మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం మఠంపల్లి, చౌటపల్లి, చెన్నాయిపాలెంలలో గణనాథుల మండపాల వద్ద అన్నదానం చేశారు. మట్టపల్లి వద్ద గల క్రిష్టానదిలో వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు,

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నేరేడుచర్ల : మండలంలోని చిల్లెపల్లి గ్రామ సమీపంలో గల మూసీ నది వంతెన వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను గురువారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, తహసీల్దారు సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎస్‌ఐ రవీందర్, కమిషనర్ అశోక్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్‌లు పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో పిచ్చి మొక్కల తొలగింపు, విద్యుత్ లైన్‌తో పాటు బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

గరిడేపల్లిలో గణనాథుల ఊరేగింపు

గరిడేపల్లి : మండల కేంద్రంలో గురువారం వినాయకుల శోభాయాత్రను భజనలు, కోలాటాల నడుమ వైభవంగా నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి మఠంపల్లి, వాడపల్లి ప్రాంతాలకు తరలివెళ్లారు.

అంజలి స్కూల్‌లో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శ్రీ అంజలి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి పాఠశాల విద్యార్థులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎస్‌ఆర్‌కే అపార్ట్‌మెంటులో కుంకుమార్చన


సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నేరేడుచర్ల : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని ఎస్‌ఆర్‌కే అపార్ట్‌మెంటులో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద గురువారం సామూహిక కుంకుమార్చనలను వైభవంగా నిర్వహించారు. వేదపండితులు ఇరువంటి శ్రీపాదశర్మ, సంతోష్‌శర్మల ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు పూజలు చేశారు. కాగా, ఉత్సవ కమిటీ చైర్మన్ కొత్తా లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్, రాచకొండ శ్రీనివాస్‌రావులు మహిళలకు పూజా సామగ్రి పంపిణీ చేశారు. 14వ తేదీన అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంటు అధ్యక్షుడు భువనగిరి అంజయ్య, ఈగా శ్రీనివాస్‌రావు, అరిబండి కిరణ్‌కుమార్, జగని శ్రీను, శ్రీరామ్, సత్యనారాయణ, నీలా శ్రీనివాస్, రాంబాబు, ఆదినారాయణ, రోశయ్య, రామోజీ, రవి, శేఖర్, మధు, నరేందర్, నాగభూషణం, మట్టయ్య, మహిళలు పాల్గొన్నారు.

భవానీనగర్‌లో అన్నదానం

మునగాల : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని భవానీ నగర్‌లో గల రాళ్ల భాయి సమీపంలో చేయూత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పోలదాసు భూషి జ్ఞాపకార్థం భార్య భద్రమ్మ సహకారంతో గురువారం అన్నదానం చేశారు. కాంగ్రెస్ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సామాజిక కార్యకర్త గంధం సైదులు, నాగేశ్వరరావు, శ్రీను, ప్రశాంత్, నారాయణ పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డూ రూ.35,023

కోదాడరూరల్ : పట్టణంలోని వర్తక సంఘం వీధిలో కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద 35 కేజీల లడ్డూను పట్టణానికి చెందిన గుడుగుంట్ల సాయివాసునాయణ- చరీష్మా దంపతులు, రఘునాథ్, కొల్లే లక్ష్మీ ఉపాసన, సాయారన్‌లు రూ.35,023లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, పీసీసీ సభ్యులు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డిలు ప్రారంభించారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో..

మోతె : మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాన్ని గురువారం శోభాయాత్రగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఇండ్ల అనిల్, ఉదయశ్రీ, ఇండ్ల వెంకటేశం, గుండ్లపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నేరేడుచర్లలో మట్టి గణపతికి పూజలు చేస్తున్న విద్యార్థులు


మఠంపల్లి : చెన్నాయిపాలెంలో అన్నదానం చేస్తున్న నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు


కోదాడరూరల్ : లడ్డూ వేలంలో పాల్గొన్న నిర్వాహకులు, నాయకులు

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత


మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నేరేడుచర్ల : మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మున్సిపాలిటీలోని 8, 11 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్ కోదమగుండ్ల సరితతో కలిసి ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచాలని కోరారు. మున్సిపాలిటీలో రోడ్ల వెంట, ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, ఎస్‌కే నజీర్, శివలక్ష్మి, సైదులు, జానీ, శ్రీను, కోదమగుండ్ల నగేష్, రాంబాబు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

హుజూర్‌నగర్ (రూరల్) : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లికి చెందిన పెండెం సైదులు, పెండెం పాపయ్యలు నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద గల మూసీ నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా హుజూర్‌నగర్‌కు ఇసుక తరలిస్తుండగా గోపాలపురం గ్రామ శివారులో పోలీసులు ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి


సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు మోతీలాల్, ఉపాధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తొడేటి బాబు, నాయకులు వీఎల్‌ఎన్‌చారి, వెంకటరెడ్డి, రామదాసు పాల్గొన్నారు.

15, 16 తేదీల్లో జాతర

హుజూర్‌నగర్ : ముత్యాలమ్మ జాతరలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలో గురువారం సల్లకుండ ఎత్తే కార్యక్రమం నిర్వహించారు. 15వ తేదీన పెద్ద ముత్యాలమ్మ, 16న చిన్న ముత్యాలమ్మ, 19న కనకదుర్గమ్మ అమ్మవారి జాతర జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పాడి రైతులకు చేయూత అందించాలి

- జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు


కోదాడ ప్రాంతీయ వైద్యశాలలో రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

కోదాడరూరల్ : ఆడ దూడల సంతానోత్పత్తికి విభజన చేసిన వీర్యాన్ని ఎక్కువగా వాడాలని, గ్రామాల్లో పశు ఫలదీకరణ శిబిరాలను ఏర్పాటు చేసి పాడి రైతులకు చేయూతనందించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు పశువైద్య సిబ్బందికి సూచించారు. గురువారం కోదాడ ప్రాంతీయ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా కోదాడలో పశు ఔషధ బ్యాంకు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పాడి, జీవాల పెంపకందారులు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, సిబ్బంది ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

హుజూర్‌నగర్ రూరల్ : నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలతో వచ్చిన వరదలకు పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం అయన ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. బూరుగడ్డ తదితర ప్రాంతాల్లో వరద నష్టం పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి నష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పోషనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, పాశం వీరబాబు, ఆవుల సైదులు, చందాల భిక్షం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు శాంతి కమిటీ సమావేశం

నడిగూడెం : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో పాటు ఉత్సవ కమిటీల నుంచి ఇద్దరు చొప్పున హాజరు కావాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తోకలవారిగూడెంనకు చెందిన తోకల సైదమ్మకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.32.500 విలువ గల చెక్కును గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్, దేవులపల్లి శంకరాచారి, మాజీ సర్పంచ్ సైదులు ఉన్నారు.


హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో క్షేత్రస్థాయిలో వరద నష్టాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం


నడిగూడెం: కాగితరామచంద్రాపురం వద్ద గండిపడిన ప్రాంతంలో అండర్ టన్నెల్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం


కోదాడరూరల్ : తొగర్రాయిలో వరదలతో జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారుల బృందానికి వివరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


అనంతగిరి : గోండ్రియాలలో వరద నష్టం వివరాలు తెలుసుకుంటున్న కేంద్ర బృందం


గోండ్రియాలలో ఫీవర్ సర్వే చేపట్టాలని వైద్య బృందానికి సూచిస్తున్న కేంద్ర బృందం

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి


చిలుకూరు : దొడ్డా నారాయణరావును సన్మానిస్తున్న సీపీఐ నాయకులు


మునగాల : ర్యాలీలో పాల్గొన్న చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు

మునగాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార జాతాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సీపీఐ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆనాడు మునగాల పరగణాలో ఉప్పల రామయ్య, చిల్లంచర్ల రఘునాథం లాంటి కమ్యూనిస్టు నాయకులు భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచారని వారి వారసత్వంతో నేటి వరకు మునగాల పరగణాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు పుట్టినిల్లుగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉప్పల యుగంధర్ రెడ్డి, ఓరుగంటి రవి, దేవరం వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, కొండ కోటయ్య, దేవరం మల్లీశ్వరి, కంబాల శ్రీనివాస్, ప్రభాకర్, సీతారాం, రామిరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సాయుధ పోరాట వార్షికోత్సవాలు

చిలుకూరు : మండలంలో గురువారం సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతవోలు, చిలుకూరు, నారాయణపురం, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో సాయుధ పోరాట అమరవీరుల స్థూపాలను ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిలుకూరులోని సీపీఐ సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావును సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొండా కోటయ్య, చేపూరి కొండలు, అనంతుల మల్లేశ్వరి, రెమిడాల రాజు, సాహెబ్ అలీ, దొడ్డా వెంకటయ్య, పార్టీ జిల్లా, మండల నాయకులు చిలువేరు ఆంజనేయులు, సుల్తాన్ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, రాము, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెలిదండలో..

గరిడేపల్లి : తెలంగాణ సాయుధ పోరాటంలో మేదరమెట్ల సీతారామయ్య త్యాగం మరువలేనిదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్ అన్నారు. గురువారం వెలిదండలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో ఆయన పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి.. వామపక్ష పార్టీలకు తీరని లోటు


హుజూర్‌నగర్ : సీపీఐ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మునగాలలో సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం శ్రేణులు

హుజూర్‌నగర్ : వామపక్ష ధ్రువ తార సీతారాం ఏచూరి మృతి వామపక్ష పార్టీలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, నాయకులు గుండు వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, కోటయ్య, రమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి బాధాకరం..

సీతారాం ఏచూరి మృతి బాధాకరమని హుజూర్‌నగర్ హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హుజూర్‌నగర్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ త్రివేణి, నాయకులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, హుస్సేన్, శీలం శ్రీను, జక్కుల వెంకటేశ్వర్లు, యోనా, మురళి, వీరబాబు, వీరస్వామి, వెంకన్న, వీరయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మునగాల : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72)మృతి పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, సాగర్‌లు అన్నారు. గురువారం మునగాల సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీతారాం సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సభ్యులు వీరబోయిన వెంకన్న, స్వరాజ్యం, సైదా, డి.స్టాలిన్‌రెడ్డి, సుందరయ్య, నబీసాహెబ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని సీపీఎం మండల పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పలువురు సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, సీనియర్ నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, రాము, రాజు, సుజాత పాల్గొన్నారు.

గరిడేపల్లి : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి బాధాకరమని పార్టీ మండల నాయకుడు ఎస్‌కె యాకూబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రాచమళ్ల రామస్వామి, తుమ్మల సైదయ్య, సోమయ్య, అర్జున్, భిక్షం, పఠాన్ మైబెల్లి, మట్టయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

మోతె : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

ఎల్ఐసీ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడరూరల్ : కోదాడ బ్రాంచ్ ఎల్ఐసీ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గుణశేఖర్, డీఎస్ రఘుల ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.విజయశంకర్, ప్రధాన కార్యదర్శిగా బి.కన్నయ్య, మహిళా కమిటీ కార్యదర్శిగా సువర్ణరాణి, ఉపాధ్యక్షుడిగా ఉపేందర్‌రావు, కోశాధికారిగా శ్రీనివాస్ డివిజన్ కమిటీ సభ్యుడిగా ప్రసాద్ బాబులను ఎన్నుకున్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

హుజూర్‌నగర్ : భారతీయ జీవిత బీమా (ఎల్ఐసీ) సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోదాడ బ్రాంచ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు శంకర్, కన్నయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్య

హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అందిస్తున్నామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సోమమ్మ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని 9వ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన జాతీయ పోషణ మాసోత్సవంలో ఆమె మాట్లాడారు. ఏఎన్ఎం లలిత, టీచరు కుమారి, ఆశా పద్మ, ఆయమ్మ, సంధ్య, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రైతు భరోసాపై స్పష్టమైన ప్రకటన చేయాలి

నేరేడుచర్ల : రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విపత్తుతో చేతికొచ్చే పంటలు నీళ్ల పాలయ్యాయన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు.